LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

డిసెంబర్ 2015

## అద్భుతమైన సియా వారసత్వ గాథ



కేరళకు చెందిన ఇద్దరు పిల్లల తండ్రి అబూబాకర్ చిన్నతనంలోనే రెటినోబ్లాస్టోమా బారినపడ్డారు. ఆటలో కంటిగాయమయిందేమోనని పరీక్ష చేస్తున్నప్పుడు రెండు కళ్ళల్లో "చుక్కలు" ఉండటాన్ని అతని తల్లి గమనించింది. అది కాన్సరని నిర్ధారణ జరిగేటప్పటికి ఒక కంటిని రక్షించడానికి చాలా ఆలస్యమయిపోయింది. అతని కుడికంటిలో అతను కుటుంబ పోషణకు ఆఫీసు పని కొంతవరకూ చేసుకోగల మేరకు పాక్షికంగా దృష్టి ఉన్నది. ఈ బాధకు తోడు అబూబాకర్ మొదటి సంతానం, అతని కొడుకుకు కూడా బైలాటరల్ రెటినోబ్లాస్టోమా నిర్ధారించబడింది. త్వరగా నిర్ధారించినప్పటికీ, తండ్రి పరిస్థితిలాగానే ఆ బిడ్డకు కూడా నాలుగు నెలల వయసులో కుడికంటిని తీసివేయవలసి వచ్చింది. ఆ బాబుకు కూడా ఎడమకంటిలో పాక్షిక దృష్టి ఉన్నది. అతను స్కూలుకు వెళ్లగలుగుతున్నాడు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నాడు.

రెండేళ్ళ క్రితం సియా పుట్టినప్పుడు, అబూబాకర్, అతని భార్య దారుణమైన పరిణామానికి సిద్ధంగా ఉన్నారు. అనుకున్నట్లుగానే ఎనిమిదవ రోజున సియాకు కూడా అదే స్థితి నిర్ధారించబడింది. ఇటువంటి కేసులలో చికిత్సకు పేరుపొందిన ఎల్విపిఇఐ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కేన్సర్‌కు పాపను తీసుకువెళ్ళమని సూచించారు. దంపతులిద్దరూ పాపను వెంటనే హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. డా స్వాతి కలికి సియా రెండు కళ్ళనూ కాపాడగలిగారు. సియా ఒక కన్నులో చూపు పరిపూర్ణంగా, మరొక కంటిలో పాక్షికంగా ఉన్నది. ఆ పాప పూర్తిగా సాధారణ జీవితం గడపగలదు. అబూబాకర్ మరియు సియాకు ప్రతి మూడు నెలలకూ కేరళనుంచి హైదరాబాదుకి చెకప్లకు వచ్చే ప్రయాణాలు ఒక కృతజ్ఞతాపూర్వక ప్రయాణం.

## ఎల్విపిఇఐలో ఇన్టర్న్‌షిప్





12వ తరగతి పిల్లలు ఎల్విపిఇఐలో ఇన్టర్న్‌షిప్ చేయడమనే ఆలోచనే అద్భుతం. నవంబరు 19 నుంచి 27 వరకూ ఎల్విపిఇఐలోని డాక్టర్లు మరియు ఇంజనీర్లతో సంభాషించే ఆ ప్రత్యేక అవకాశం నాకు దొరికింది. సంస్థ పునరావాస కేంద్ర పర్యటనలో డబ్బాలను గుర్తించడానికి రబ్బరుబాండ్లను పెట్టడం దగ్గరనుంచి అత్యాధునిక టెక్స్ట్ టు స్పీచ్ సాఫ్ట్‌వేర్లు, 3డి దృష్టి సవరణ పరికరంవరకూ అనేక పరికరాల సహాయంతో మందగిస్తున్న దృష్టి లేదా అంధత్వంగల వ్యక్తులు సాధారణ జీవితాన్ని జీవించే విధానాలన్నీ చూడగలిగాను. డా నందిని మరియు డా మాథ్యూ ప్రత్యక్ష అనుభవంలో అంతర్గతమైన న్యూరోసైకాలజీ విశ్లేషణ చేయడానికి ఒక ప్రయోగంపై కృషి చేయడాన్ని గమనించాను. ఓపీడీలో డా సోమశిల మూర్తి ఆప్తల్మాలజీ మరియు ఆప్టోమెట్రీ విస్తార అధ్యయన విషయాలని నేను గ్రహించుకునేటట్లు విశదీకరించారు. ఐ-ఇమేజింగ్ ప్రక్రియలగురించి డా వీరేంద్ర సాంగ్వాన్ నాతో చర్చించారు. శ్రీ కిరణ్ చల్లా నాకు మార్గదర్శకత్వం వహించారు.

మైక్రోబయాలజీ లాబ్‌లో డా సావిత్రి శర్మ కార్నియా నమూనాలో భాగాన్ని, దాని సేద్యాన్ని మరియు మైక్రోస్కోపు కింద పరిశీలించడాన్ని చూపించారు. ఆర్కిటిక్ మరియు అంటార్కిటికాలను సందర్శించిన డా శివాజీ తన జీవశాస్త్ర అనుభవాలను మాతో పంచుకున్నారు. ఇది నిజంగా ఒక విద్యాపర అనుభవం!

నవీనీకరణ కేంద్రం 'సృజన' సందర్శించినప్పుడు కంటి సమస్యలను గుర్తించి, నిర్ధారణ చేసే ప్రక్రియలను సులభతరం చేయడంలో అంతర్జాతీయ నేత్ర నిపుణులతో కలిసి పనిచేస్తున్న ధృవ్ జోషి మరియు ఇతర ఇంజనీర్లను కలిసాను. ఎంఐటీ రీథింకింగ్ డిజైన్ ఎగ్జిక్యూషన్ సూత్రం యొక్క అద్భుత అన్వయం ఇది. వారి నమూనాలన్నింటి ప్రదర్శనను చూడగలిగాను. ఇది నాకు అనేక విషయాలలో మెళకువలను తెలియజెప్పింది. కొన్ని పనులు చేయగలిగాను. ఇతరుల జీవితాలలో మార్పు తీసుకురావడానికి ఇంజనీరు కావడం అడ్డంకి కాదని తెలుసుకున్నాను.

సంకేత్
12వ తరగతి, మెరిడియన్ స్కూల్, బంజారా హిల్స్, హైదరాబాద్